క్లుప్తంగా

మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు

శివదీక్ష చేపట్టిన శివస్వాములు



శివదీక్ష చేపట్టిన శివస్వాములు

కొడంగల్ రూరల్: పట్టణంలోని మహదేవుని ఆలయంలో బుధవారం వేకువజామున వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్వాములు శివదీక్ష చేపట్టి శివలింగానికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, అష్టోత్తర శతనామావళి, లింగాష్టకం, బిల్వాష్టకం, దూప, దీప నైవేద్యాలను సమర్పించారు. గురుస్వాములు శివదీక్ష చేస్తున్న వారికి మాలావేశారు. అనంతరం నిర్వహించిన పూజలో పాల్గొన్నారు.

ముగిసిన గ్రామదేవత బోనాలు



బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న మహిళలు

మర్పల్లి: మండల పరిధిలోని దామస్తాపూర్‌లో మూడు రోజులుగా కొనసాగిన గ్రామదేవతల బోనాలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు ఊరడమ్మతల్లి దేవత మూర్తికి బోనాల ఊరేగింపు నిర్వహించారు. మహిళలు బోనాలతో ప్రదక్షిణలు చేశారు. అనంతరం నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

క్యాలెండర్ ఆవిష్కరణ

దుద్యాల్: అల్లిఖాన్‌పల్లిలో మున్నూరుకాపు సంఘం నూతన క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొడంగల్ తాలుక కమిటీ కార్యవర్గ సభ్యులు గండె వెంకటేశం మాట్లాడారు. అందరూ కలిసి కట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి గ్రామంలో కార్యవర్గం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ ప్రెసిడెంట్ రమేశ్, నరేశ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: కొడంగల్, దుద్యాల, బొంరాస్‌పేట మండలాల్లో సంక్రాంతి సందర్భంగా మంగళవారం మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కమిటీ అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాకారం మల్లయ్య, యువక మండలి అధ్యక్షుడు కానుకుర్తి హన్మంత్ రెడ్డి పటేల్, గౌరవ అధ్యక్షుడు బాకారం శేఖర్, కోశాధికారి కానుకుర్తి నర్సిరెడ్డి, సంఘం సభ్యులు అరిగె ఓం ప్రకాశ్, సిరుసని శ్యాంసుందర్, అనంతప్రసాద్, బొంకురు నరేష్‌కుమార్, బాకారం అరుణ్‌కుమార్, తూము రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

మకర విలక్కు పూజలు

కొడంగల్: పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ ఆలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో మాలధారులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మకర సంక్రాంతి సందర్భంగా మకర విలక్కును పురస్కరించుకొని పూజలు చేసినట్లు గురు స్వాములు ఉమాపతిగౌడ్, బుక్క విజయ్‌కుమార్, మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండలం పాటు నిష్టగా దీక్ష చేసి కేరళలోని అయ్యప్ప స్వామి సన్నిధానానికి గురువారం వెళ్లనున్నట్లు వారు పేర్కొన్నారు.

మాంసం విక్రయాలకు డిమాండ్

కొడంగల్: సంక్రాంతి సందర్భంగా బుధవారం పట్టణంలో మాంసం విక్రయాలకు డిమాండ్ పెరిగింది. మటన్ కిలో రూ.700, చికెన్ కిలో రూ.240, కొర్రమట్టలు రూ.500, నాటు కోడి కిలో రూ.500 చొప్పున విక్రయించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులను అందజేస్తున్న నాయకులు

దోమ: సంక్రాంతి పురస్కరించుకుని దోమ మండలం లింగన్‌పల్లి గ్రామంలో కొండని రాజు తల్లి లక్ష్మి జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

జోరుగా కల్తీ..!

- మార్కెట్‌లో నాణ్యతలేని నిత్యావసరాల అమ్మకాలు
- పేదల ఆరోగ్యానికి భద్రత కరువు
- వ్యాధుల బారిన వినియోగదారులు
- పట్టించుకోని అధికారులు



నకిలీ కారంపొడి




టాస్క్‌ఫోర్సు అధికారులు స్వాధీనం చేసుకున్న కారంపొడి బస్తాలు

కొడంగల్: కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా నకిలీ నిత్యావసర సరుకులు, తిను బండారాల కల్తీ జోరుగా సాగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో పేదల ఆరోగ్యానికి రక్షణ కరువైందని కొందరు విమర్శిస్తున్నారు. మార్కెట్‌లో నకిలీ నిత్యావసరాల అమ్మకాలు పెరుగుతున్నాయి. దీన్ని కట్టడి చేసే అధికారులు కనిపించడం లేదు. కొడంగల్ ప్రాంతం వికారాబాద్ జిల్లాలో కలిసి ఆరేళ్లు దాటినా ఇప్పటి వరకు ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ పర్యటించి తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. కొంతమంది వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా వస్తువులను కల్తీ చేస్తున్నారు. పాలు, చక్కెర, కారం పొడి, మంచినూనె, టీ పౌడర్, బియ్యం, అల్లం వెల్లుల్లి పేస్ట్ ఇలా నకిలీ సరుకులు విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. దీన్ని ఉపయోగించిన వినియోగదారులు రోగాల బారిన పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

గతంలో తనిఖీలు..

బహిరంగ మార్కెట్‌లో నకిలీ కారం పొడిని విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో వికారాబాద్ టాస్క్‌ఫోర్సు పోలీసులు గతంలో వాటిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ వెంకటేశం ఆధ్వర్యంలో కొడంగల్‌లోని పలు కిరాణ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో బస్టాండ్ సమీపంలోని కిరాణ షాపులో కల్తీకారం పొడి ప్యాకెట్లు లభించాయి. 10 కిలోల ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంలో షాపు యజమానిని ప్రశ్నించారు. అతను గండీడ్ మండలం కమలాపురం గ్రామానికి చెందిన వ్యక్తి దగ్గర కొనుగోలు చేసినట్లు పోలీసులకు చెప్పాడు. దీంతో అతని ఇంట్లో కూడా అధికారులు తనిఖీలు చేయగా 190కిలోల కారంపొడి లభించింది. ఈ విషయం గురించి అతనిని విచారించగా హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతంలో ఓ వ్యక్తి నకిలీ కారంపొడి సరఫరా చేస్తున్నట్లు తెలుసుకొని అక్కడికి వెళ్లి సోదాలు చేశారు. ఈ సోదాలో 10 క్వింటాళ్ల కల్తీకారం పొడి లభించింది. నాసిరకం మిరపకాయలు, బియ్యం పిండి, ఉప్పు, ఎరుపు రంగు, మంచినూనె కలిపి కారం పొడి తయారు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఇలా తాగే పాలతో సహా నిత్యావసర సరుకులన్నింటినీ కొందరు వ్యక్తులు బహిరంగ మార్కెట్‌లో విక్రయించి ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ విషయంపై పోలీసు అధికారులను వివరణ కోరగా నకిలీ, నాసిరకం సరుకులు విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ఎలాంటి వస్తువులు అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. నకిలీలను నియంత్రించడానికి కొడంగల్ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని ఉన్నతాధికారులు చెబుతున్నారు. నకిలీల విషయంలో ప్రజలు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.



టాస్క్‌ఫోర్సు స్వాధీనం చేసుకున్న కారంపొడి ప్యాకెట్లు

నేటినుంచి దరఖాస్తులను పరిశీలిస్తాం

తహసీల్దార్ కిషన్



మాట్లాడుతున్న తహసీల్దార్ కిషన్

దుద్యాల్: మండలంలో నూతన రేషన్‌కార్డులకు సంబంధించిన దరఖాస్తులను గురువారం నుంచి పరిశీలిస్తామని తహసీల్దార్ కిషన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకున్న 629 రేషనకార్డులకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రత్యక్షంగా ఆయా గ్రామాలకు వెళ్లి సర్వే చేస్తామన్నారు. అర్హులను గుర్తించి పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. దుద్యాల్‌లో 84, సోమ్లనాయక్ తండాలో 12, అల్లిఖాన్‌పల్లిలో 26, లగచర్లలో 47, రోటిబండతండాలో 12, ఈర్లపల్లిలో 19, సాగారం తండాలో 15, సత్తర్‌కుంట తండాలో 23, సంత్రకుంట తండాలో 8, హస్నాబాద్‌లో 125, చెట్టుపల్లిలో 14, చిలుముల మైల్వార్‌లో 25, నాజుఖాన్‌పల్లిలో 9, ఎక్కచెరువుతండాలో 15, హంసంపల్లిలో 15, హకీంపేట్‌లో 19, పోలెపల్లిలో 27, ఆలేడ్‌లో 30, కుదురుమల్లలో 58, సంగాయిపల్లిలో 25 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

కోటబాసుపల్లి అభివృద్ధికి కృషి



నివాళులర్పిస్తున్న నర్సింహారెడ్డి

ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నర్సింహారెడ్డి

తాండూరు రూరల్: కోటబాసుపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ హో మంత్రి సబితారెడ్డి సోదరుడు ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు మండలం కోటబాసుపల్లిలో నర్సింహారెడ్డి తల్లి వెంకటమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుట్టిన ఊరు కోటబాసుపల్లిని మరవనన్నారు. ఈ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోట్టిగ రాంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాగప్ప, నర్సిరెడ్డి, కిష్టప్ప, శశిధర్, వెంకట్రాంరెడ్డి, పోలీస్ వెంకటయ్య, రియాజ్, జగదీష్, కుర్వ రాజు, బురానోద్దిన్, కరణం చందు, బాలరాజు, మాశప్పలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న అశోక్‌కుమార్



దోమ: చెక్కు అందిస్తున్న నాయకులు

కుల్కచర్ల: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పుర్సంపల్లి గ్రామంలో బాధితురాలు నవనీతరెడ్డి కుటుంబానికి మంజూరైన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు రూ.34వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ యాదవ్, బేరి వెంకటేష్, యాదగిరి, దామోదర్ రెడ్డి, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్

దోమ: పేదలకు అండగా కాంగ్రెస్ నిలుస్తుందని పరిగి మార్కెట్ కమిటీ డైరక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దోమ మండలం గుండాల గ్రామంలో కృష్ణయ్య అనే వ్యక్తికి రూ. 52వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదలకు మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధి వరంగా ఉంటుందన్నారు. దస్తయ్య, శ్రీను, చెన్నయ్య, చిన్నప్ప, దర్శయ్య, శ్రీను, దస్తయ్య, దస్తప్ప పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట: క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బొట్లోనితండాలో సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు క్రికెట్ టోర్నీని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శేరి రాజేశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పండగపూట గ్రామాల్లో నిర్వహించే ఆటలు ఎంతో ఉల్లాసాన్నిస్తాయన్నారు. దీంతో స్నేహభావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింలుగౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అనీఫ్, ఎస్ఐ యండీ రవూఫ్, కాంగ్రెస్ మండల నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సింలు నాయుడు, బాల్‌రాజ్‌గౌడ్, మల్లికార్జున్, సేవాలాల్ సంఘం నాయకులు దేశ్యానాయక్, మేగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట: క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో రాజేశ్‌రెడ్డి తదితరులు

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: పండగ సందర్భంగా ప్రతి గ్రామంలో యువకులు సందడి చేశారు. రెండు రోజులు క్రికెట్ ఆడారు. పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చిన యువకులు అక్కడ నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.

పూడూరులో..

పూడూరు: క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పీఏసీఎస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామక్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీలాపూర్, ఎన్కేపల్లి గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలగాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, రాజేందర్ రెడ్డి, రాంచంద్రయ్య, శంకరయ్య, రాములు, మాలమహానాడు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నవీన్, ప్రవీణ్, దయాకర్, ప్రశాంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

దోమలో..

దోమ: క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం పెంపొందుతుందని పరిగి ఎమ్మెల్యే సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శివారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. యువకులు నైపుణ్యం ఉన్న క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాంరెడ్డి, ఆల్తాప్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మోమిన్‌పేట: ఎన్కేపల్లిలో విజేతలతో నిర్వాహకులు



దోమ: ట్రోఫీ ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి



పూడూరు: ఎన్కేపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

గోదాదేవికి నీరాటోత్సవం



స్వామివారి ఊరేగింపు

కొడంగల్: పేదల తిరుపతిగా పేరుగాంచిన పట్టణంలోని పద్మావతీ సమేత శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవికి నీరాటోత్సవం నిర్వహించారు. కనుమ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి అభిషేకం మండపంలో ఉత్సవం అలంకార తిరుమంజనం, నీరాటోత్సవ మహాభిషేకం, పంచామృతాలతో అమ్మవారికి నీరాటోత్సవం నిర్వహించారు. శ్రీవారి ఉత్సవమూర్తులను ఆస్థాన మంటపంలోకి తీసుకొచ్చి విశేష అర్చనలు నిర్వహించారు. బెల్లం పొంగలి ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించారు. భక్తుల సమక్షంలో అమ్మవారి నోము నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అలంకరణ చేసి చాట వాయినాలు, నైవేద్యం సమర్పించారు. ఆలయ వీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



తాండూరు టౌన్: ముగ్గు వేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్వప్నాపరిమళ్



తాండూరు రూరల్: కందనెల్లిలో ముగ్గులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు మంజుల



అనంతగిరి: వికారాబాద్‌లో ముగ్గు వేస్తున్న చిన్నారులు

వైభవంగా సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో భోగి, సంక్రాంతి, కనుమ మూడురోజులు సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే మహిళలు ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు. గొబ్బెమ్మల మధ్య పూలు, పసుపు, కుంకుమలతో అలంకరించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా గాలిపటాలను ఎగురవేశారు. పండుగ సందర్భంగా ముగ్గులపోటీలు, క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.



ధారూరు: శాలివాహన కాలనీలో..



నవాబుపేట: నారెగూడలో ముగ్గు వేస్తున్న మహిళలు, పిల్లలు



పరిగి: ముగ్గులు వేస్తున్న చిన్నారులు, మహిళ



యాలాల: మండల కేంద్రంలో ముగ్గు వేస్తున్న మహిళ



కుల్కచర్ల: ఇప్పాయిపల్లిలో ముగ్గు వేస్తున్న యువతి

తప్పని తాగునీటి కష్టాలు



ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

- పైప్‌లైన్ పగలడంతో సరఫరాకు అంతరాయం
- ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు
- సత్వరమే మరమ్మతులు చేయాలని వేడుకోలు



వృథాగా పోతున్న నీరు

దుద్యాల్: తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో మంగళవారం హస్నాబాద్ గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెద్ద చెరువు నుంచి గ్రామానికి సరఫరా అయ్యే తాగునీటి బోరు పైపులైన్ పగిలిపోవడంతో నీటి సరఫరాకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. గ్రామ పంచాయతి సిబ్బంది ఈ విషయాన్ని తెలుసుకొని ప్రత్యామ్నాయ చర్యలకు పూనుకున్నారు. పైప్‌లైన్ పగలడంతో తాము నీటిని విడుదల చేయలేకపోయామన్నారు. పండగ సందర్భంగా మూడు రోజులు నీటి వినియోగం ఎక్కువగానే ఉంటుందని నీటి సరఫరా బంద్ కావడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. వారి సమస్యను దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ అధికారులు ట్యాంకర్ సహాయంతో తాత్కాలికంగా నీటిని సరఫరా చేశారు. ట్యాంకర్ ద్వారా సరఫరా చేసిన నీరు సరిపోకపోవడంతో ప్రజలకు నీటి కష్టాలు తప్పలేదు. సెలవు రోజులు కావడంతో గ్రామ పంచాయతీ కార్మికులు అందుబాటులో లేకపోవడంతో పగిలిన పైపులైన్‌ను అధికారులు మరమ్మతులు చేయలేకపోయారని వారు తెలిపారు. ఈ విషయంలో అధికారులు సత్వరమే స్పందించి పైపులైన్ మరమ్మతు పనులు చేయించాలని ప్రజలు వేడుకొంటున్నారు. సత్వరమే బాగుచేసి నీటి సరఫరాను సక్రమంగా అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.